కథ

# ధనమూలమిదం జగత్

◆ తాడేపల్లి భాగ్యలక్ష్మి మాధవ్ ◆

## సాయంత్రం ఆరుగంటలయ్యింది.

హడావిడిగా హాస్పటల్ కి బయలుదేరబోతున్న కృష్ణ కాలింగ్ బెల్ మోత విని... తలుపు తీశాడు.

ఎదురుగా మరదలు లక్ష్మి.

"అరె... రా...రా... ఇప్పుడొచ్చేవేం... ఒక్కదానివేనా... పిల్లల్ని తీసుకురాలేదా..." అడుగుతూనే పక్కకు తప్పుకుని లక్ష్మికి చోటిచ్చాడు లోపలికి రావటానికి.

మౌనంగా లోపలికొచ్చి.... అక్కడే ఉన్న కుర్చీలో చతికిలబడింది.

"ఎవరండీ వచ్చింది..." పనిమనిషితో ఏదో మాట్లాడుతున్న సుశీల హాల్లోకి వచ్చింది.

"మీ ముద్దుల చెల్లెలు..." హాస్యంగా అన్నాడు కృష్ణ.

"అదేమిటే...ఒక్కదానివే వచ్చావు? మాధవ రాలేదూ?"

అడ్డంగా తలూపింది లక్ష్మి. సుశీల ప్రశ్నకి.

పరీక్షగా లక్ష్మినే చూశాడు కృష్ణ.

ఎందుకో లక్ష్మి ముఖం వాడిపోయి ఉంది. మానసికంగా కృంగిపోయినట్లుగా తెల్లగా పాలిపోయింది.

"సరే... సరే... మీ అక్కా... చెల్లెళ్ళు... మాట్లాడుకుంటూ ఉండండి... అలా అని వంట సంగతి మర్చిపోయేరు..." నవ్వుతూ అన్నాడు కృష్ణ వాతావరణం తేలిక చేయటానికి.

ఎందుకో ... ఏదో బలమైన కారణం లేకుండా అలా పిల్లల్ని వదిలిరాదు. నెమ్మదిగా తనే చెబుతుంది లే... ఒత్తిడి చేసిన కొద్దీ చెప్పటానికి బిడియ పడచ్చు...

"సుశీలా... అది ఇప్పుడే వచ్చిందిగా... కాసేపున్నాక అన్నీ చెబుతుందిగానీ... ముందు కాఫీ ఇవ్వు.. నేను వెడుతున్నాను..."

"బావగారూ..." నెమ్మదిగా పిలిచింది లక్ష్మి.

వెళ్ళబోతూ వెనక్కి తిరిగాడు కృష్ణ.

"మీరు మళ్ళీ ఎప్పుడొస్తారు?... నేను ఈ రాత్రికే వెళ్ళిపోవాలి..."

"అదేమిటి?... ఒక్కదానివే... రాత్రి వెడతావా?... నేను త్వరగానే వస్తానుగానీ... కాస్త ముఖం కాళ్ళూ.. చేతులూ కడుక్కొని రిలాక్సవు... రేపు వెళ్ళచ్చులే..."

మరోమాటకు అవకాశం ఇవ్వకుండా బయటకెళ్ళిపోయాడు కృష్ణ.

లక్ష్మి అలా వచ్చేసరికి సుశీలకి కూడా చాలా ఆశ్చర్యంగానే ఉంది. ఎందుకంటే ఏనాడూ తన కష్టం తెలీనీకుండా నవ్వుతూ ఉండే వ్యక్తిఅలా ఎందుకుంది? ఒకవేళ మొగుడూ, పెళ్ళాం ఏదన్నా గొడవపడ్డారా? ఈ ఆలోచనలకి తనలో తనే తిట్టుకుంది ఏనాడూ వాళ్ళు గొడవపడటం చూడలేదు. ప్రయివేటుగా ఎలక్ట్రికల్ కాంటాక్ట్స్ చేసే మరిది సంపాద కుటుంబ పోషణకి... సరిగా సరిపోక పోయినా... అత్తగారి తరుపున వచ్చిన ఆస్తితో ఇల్లు కట్టు కుని... ఓ చిన్న స్కూలు పెట్టుకుని, నడుపుకుంటూ ముగ్గురు పిల్లలతో గుట్టుగా సంసారం చేసుకుంటున్నారు. మరి... ఇపుడేమయిందో... ఆలోచిస్తూనే కాఫీ కప్పు చెల్లెలికిచ్చింది సుశీల. తను కూడా అక్కడే వున్న కుర్చీలో కూర్చుంది. మౌనంగా కాఫీ తాగుతున్న చెల్లెల్ని చూస్తూ.

"అక్కయ్యా! బావగారు వచ్చేసరికి ఎంత టైము పడుతుంది?" నెమ్మదిగా అడిగింది సుశీలని లక్ష్మి.

"ఇపుడేగా వెళ్ళారు. అక్కడ పేషంట్లని బట్టీ ఉంటుంది. అయినా త్వరగా వస్తానని చెప్పారుగా. వచ్చేస్తారులే... నువ్వు స్నానం చేస్తే చెయ్యి... నేను వంట చేసేస్తాను..."

"ఇపుడేం వద్దు. బావగారు రాగానే మాట్లాడి వెళ్ళిపోతాను. మళ్ళీ పిల్లలు భయపడతారు. అందుకే ఆయన్ను ఇంట్లో ఉంచి వచ్చాను..."

చెల్లెల్ని వంక దీర్ఘంగా చూసింది సుశీల.

అయిదుగురు అక్కచెల్లెళ్ళల్లో ఆఖరిది లక్ష్మి. అమ్మ చిన్నప్పుడే చనిపోవటంతో... అమ్మమ్మ గారాబంతో మొండితనం బాగా అబ్బింది. తను అనుకున్నది చేసి తీరే మెంటాలిటీ...

"ఇంతకీ ఏమయిందే?"

"ఏం లేదు... నాకు అర్జంటుగా ఒక పాతికవేలు కావాలి..."

"పాతిక వేలే!..." ఉలిక్కిపడింది సుశీల.

"అవును... ఇంటికోసం బాంక్ లో లోను తీసుకున్నాం. అది తీర్చకపోతే పరువు పోతుంది. ఆయన చాలా బెంగగా వున్నారు అందుకని..."

"అందుకని పాతికవేలు మేమెక్కడ తేమే... అయినా తిరిగి ఎలా తీరుస్తావు?"

"అక్క వంక చూసింది లక్ష్మి

"ఇల్లు అమ్మి.... అప్పటి దాకా వడ్డీ కడతాను...

"నువ్వు వడ్డీ కట్టినా... ఇప్పుడు మాకు అంత డబ్బు ఎక్కడిది? పిల్లల చదువులకే ఎక్కడిదీ సరిపోవటంలేదు. పెద్దాడికి చదువు పూర్తయి... ఉద్యోగం చేస్తున్నా... వాడి జీతం పైసా ముట్టుకోరు బావగారు. వాడికే... ఎదురు పంపాలి... సుమన్ కి మెడిసిన్ చదివించటానికి ఎంత ఖర్చు అవుతోందో


హెచ్చరిస్తున్నా మనసు చంపుకొని వచ్చింది.

తెలుసా? ఏదో గుట్టుగా వేస్తున్నాం కాబట్టి... బయట పడటం కాదుగానీ.. కాకపోతే ...మేము కూడా.. నీలాగే అడగాల్సివచ్చేది ఎవరినైనా... ఆగకుండా చెబుతున్న అక్కగారి వంక చూస్తూ ఉండి పోయింది. వారు ఇయ్యదలచుకుంటే పాతికవేలు ఓ లెక్క కాదు... అది తెలిసే... అక్క గట్టితనం గురించి మనసు హెచ్చరిస్తున్నా మనసు చంపుకుని వచ్చింది. ఎలాగోలా ఈ ఆపద గట్టెక్కితే ఇల్లు అమ్మి అయినా వాళ్ళ బాకీ తీర్చవచ్చనే ఆలోచనతో... వచ్చింది.

అక్క మాటలకి ఆమె మనసు బాధతో విలవిలాడింది. అదే ఇంకోసారి అయితే... సరైన సమాధానం చెప్పేది...తన కాలం సరిగా లేక...

"ఏం చేస్తున్నారు అక్కా చెల్లెళ్ళు" అప్పుడే వచ్చిన కృష్ణ మాటలకి ఈలోకంలోకి వచ్చారు ఇద్దరూ.

"అదుగో... మీ బావగారే వచ్చారు... అదేదో డబ్బుకోసం వచ్చిందట... వందైతే సర్దగలంగానీ... వేలు...వేలు... ఎక్కడ నుంచీ తేగలం... మీరు



మాట్లాడుతూ ఉండండి... నేను అన్నం కుక్కర్లో పడేసి వస్తాను.. వంటగదిలోకి వెళ్ళిపోయింది సుశీల.

కట్టె...కొట్టె... తెచ్చె... అని రామాయణం అంతా మూడు ముక్కల్లో చెప్పగలిగావుగానీ సుశీలా ... నువ్వు ప్రయత్నం చేస్తే మంచి రచయిత్రివి కాగలవు సుమా.. భార్య మనస్తత్వం తెలిసిన కృష్ణ.. ఆమె ఏం మాట్లాడినా... దాన్ని సరసంగా ఉండేటట్లుగా వేసుకున్నాడు... లేకుంటే...ఆమె దురుసు స్వభావానికి పూటకో గొడవ లేవటం ఖాయం. అత్తలేని కోడలుత్తమురాలు.. కోడలు లేనత్త గుణవంతురాలు.. అని ఆ బెడద కూడా ఆమెకి లేదు. ఇద్దరూ మగపిల్లలే...బరువులూ బాధ్యతలూ లేని సంసారం... ఈమధ్య ఏమీ తోచక... చిన్న చిన్న కథలు రాయటం మొదలుపెట్టింది... అప్పుడప్పుడు అవి వెలుగులోకి వస్తున్నాయి... అందుకు తగ్గ హంగులన్నీ ఏర్పాటుచేసుకోగల... తెలివి తేటలూ. స్థోమతా రెండూ ఉన్నాయి... ఇకనేం!... ఆమె నోటికి తన... పరబేధం లేకుండా పోయింది.. అనాలోచితంగా మాట్లాడటం... తను మాట్లాడి చెప్పిందే వేదంగా వేసుకోగలుగుతోంది.

"అక్క వ్యవహారం చూసిన లక్ష్మికి ఇక ఒక్క నిముషం అక్కడ ఉండబుద్ధి పుట్టలేదు... ఇలా అడిగే కంటే... ఇల్లు అమ్ముటయే ఉత్తమంగా తోచింది... అనవసరంగా అక్క మనస్థత్వం తెలిసి కూడా తాను ఇక్కడికి వచ్చి చాలా పొరపాటు చేశానని గ్రహించింది.

లక్ష్మి ముఖంలోని భావాలు చదివిన కృష్ణ... ఆమె ఎంత బాధపడుతుందో అర్థం చేసుకున్నాడు.

"చూడమ్మా! మీ అక్క సంగతి తెలియనిదేముంది? చెప్పు!... అసలు అంత డబ్బు అవసరం మీకెందుకు కలిగింది? ఒక్కసారిగా పాతిక వేలంటే మేము మటుకూ ఎక్కడ తేగలం చెప్పు? వివరంగా ... మీ అవసరాన్ని చెబితే... ఆలోచిద్దాం..."

ఇద్దరు చెప్పిన దాంట్లో ఒకే అర్థమున్నా ఆ చెప్పే తీరూ... ఆపద్ధతీ ... అందుకే...ఆయనంటే అంత గౌరవం లక్ష్మికి.

తన మనసులోని బాధనంతా మాటల రూపంలో వెడలకక్కేసింది.

అపుడు అర్థం అయింది కృష్ణకి. వాళ్ళకి ఆ డబ్బు ఎంత అవసరమో. కానీ... అంత డబ్బు తన దగ్గర లేదే...

ఆలోచనలో ఉన్న భర్త దగ్గరికి దూకుడుగా వచ్చింది సుశీల.

కథ

**ఆమె ఏం మాట్లాడినా సరసంగా ఉండేటట్లు చేసుకొన్నాడు.**

''మీరూరుకోండి. ఉట్టపుడు మనం గుర్తుకు రాము. డబ్బు అవసమయితేనే ... అయినా... ఇప్పుడు మనకి అంత డబ్బు ఎక్కడి నుంచి వస్తుంది రేపు అన్న గడువుకి అది ఇయ్యకపోతే... ఇప్పుడు.. దాని పరువు కాదు... రేపు మనం... బజారు కెక్కాల్సివుంటుంది... ఇంకేదో అనబోయిన భార్యని... గద్దించాడు కృష్ణ.

''నువు ముందునోరుముయ్యి... ఎందుకలా అరుస్తావు? సమస్యకి పరిష్కార మార్గంలో ఆలోచించాలి గానీ... ఇలా కాదు...''

''అవున్లెండి... నేనేది చెప్పినా... మీకలాగే ఉంటుంది. మీ ఇష్ట మొచ్చినట్లు చేసుకోండి. విసురుగా అక్కడనుంచి వెళ్ళిపోయింది.

''వద్దు లెండి బావగారూ! ఇల్లు బేరం ఇపుడే పెట్టేస్తాను'' పౌరుషంగా పైకి లేచింది లక్ష్మి.

అబ్బబ్బ! ఇద్దరూ ఇద్దరే. ఒకతల్లే కన్నదిగా. అంత పౌరుషంగా మాట్లాడుతున్నావే. రేపు ఇల్లు అమ్మి బాకీ తీరుస్తానంటున్నావు. మరి ఎక్కడుంటారు?

''చెట్టుకింద... మీ కెందుకండీ?... '' దూకుడుగా వచ్చింది సుశీల.

కృష్ణలో సహనం చచ్చిపోయింది.

''సుశీలా! నువ్వు ఈ విషయంలో అసలు మాట్లడద్దు. ముందు లోపలికి వెళ్ళు'' గట్టిగా అరిచాడు.

రుసరుసలాడుతూ లోపలికెళ్ళిపోయింది సుశీల.

''చూశావా! మీ అక్క అన్నమాట నీకు కష్టం కలిగించినా అందులో ఎంత నిజం ఉందో. తిన్నా తినకపోయినా ఒక ఇల్లుంటూ ఉంది. అది అమ్మేకుంటే మీరేమవుతారోనని దాని బాధ. కానీ నీ సమస్య కూడా మామూలుది కాదు. ఇపుడే అమ్మితే తిరిగి మీరేమీ అమర్చుకోలేదు. అలాగని వేరే వచ్చే మార్గమూ లేదు.

''సరే... ప్రస్తుతం నా దగ్గర పదమూడు వేలున్నాయి. అవి తీసుకుని నువ్వెళ్ళు. రేపు నేను బాంక్ నుంచి మిగతాది డ్రా వేసి తెస్తాను సరేనా''

మౌనంగా తలూపింది లక్ష్మి.

''సుశీలా! అన్నం పెట్టెయ్యి. లక్ష్మి మళ్ళీ వెళ్ళిపోతుంది.''

రుసరుసలాడుతూనే వడ్డించింది సుశీల.

అన్నం తిన్న లక్ష్మిని బ్రతిమాలి అన్నం తినిపించాడు కృష్ణ. అతని కళ్ళకి ఆమె ఎపుడూ పసిపిల్లే.

0 0 0 0 0

అప్పుడే స్కూలు మూసి వచ్చిన లక్ష్మి ఉసూరుమని మంచం మీద చతికిల బడింది. అపుడే సుశీల వాళ్ళ ఊరునించి మనిషి వచ్చాడు. ఉత్తరం పంపింది సుశీల.

''లక్ష్మికి... నువ్వు మా దగ్గర తీసుకున్న డబ్బుకి ఏ నెలకానెల వడ్డీ పంపుతానన్నావు? అపుడే రెండో ఏడు దగ్గర పడింది. మీ బావగారు తను అడుగలేక నన్ను రాయమన్నారు. మీ ఇంటి బేరం ఎక్కడ దాకా వచ్చింది? మీరు నాలుగు లక్షలు చెబుతున్నారట. మార్కెట్‌లో అంత రేటు లేదంటున్నారు. మాకు తెలిసిన కోమటి ఒకరున్నారు. ఆయన రెండున్నర లక్షలకైతే కొంటారట. అదీకాక మా అబ్బాయి పెళ్ళి సెటిలవబోతోంది., నాకూ ఖర్చులుంటాయికదా. మొన్ననే నలభై వేలు పెట్టి కారు కొన్నాము. అమ్మాయికి రవ్వల దుద్దులు తప్ప అన్నీ ఉన్నాయట నీ డబ్బు నువ్విస్తే వడ్డీతో సహా నలభై రెండు వేలయింది. ముహూర్తం పెట్టుకోగానే రాస్తాను. అప్పటికి ఏర్పాటు చెయ్యి. రవ్వల దుద్దులు కొనాలి. లేకపోతే వాళ్ళలో మలకన అయిపోతాము. వాళ్ళు లక్షల కట్నంలో మనది సముద్రంలో కాకిరెట్టంత. అందుకే సాధ్యం అయినంత త్వరగా మీ బేరం సెటిల్ వేసుకోండి. ఉంటాను.

మీ అక్క సుశీల

అప్పు తెచ్చిన దగ్గర్నుంచీ భార్య భర్తలిద్దరికీ నిద్ర పట్టటం మేదు. అయిదు లక్షలమ్మవలసిని ఆ ఇల్లు వారి అవసరాలను గుర్తించి ఆ ప్రాంతాల వారే మూడు లక్షలకి అడుగుతున్నారు. వడ్డీతో సహా ఒక్కసారే ఇద్దాం. మంచి బేరం వస్తే ఎలాగూ అమ్ముతున్నాం కదా అని ఆగిన వారికి ఇక ఒక క్షణం కూడా ఆగబుద్ధి కాలేదు.

ఎంతకయినా అమ్మి ముందు అక్కగారి డబ్బు వడ్డీతో సహా ఇచ్చి వియ్యాలవారి దగ్గర వారి పరువు నిలిపేటట్లు వేయాలి.

తాము ఈరోజు కాకపోతే రేపయినా అమ్మాల్సిందే. అంతకాడికి ఇపుడే అమ్మితే మాట పోకుండా ఉంటుంది.

అంతే. క్షణాల మీద బేరం కుదిరిపపోయింది. అడ్వాన్స్‌గా ఏభయివేలు ముట్టిన మరుక్షణం ఫోన్ చేయించి అక్కగార్కి మర్నాడు డబ్బు తెస్తున్నా

## మాధురి క్రొత్త వ్యాపకం



మాధురీ దీక్షిత్ నటనతో పాటు క్రొత్త బాధ్యతను చేపట్టింది. పూనాలో డి.యన్.కులకర్ణి నాయకత్వంలో ఏర్పడిన ఒక రియల్ ఎస్టేట్, కన్‌స్ట్రక్షన్ కంపెనీలో డైరక్టరుగా చేరింది. పెట్టుబడిగా ఆమె పూనాలో కొన్ని ఫ్లాట్లను కొందట. మీకెవరికైనా పూనాలో ఏదైనా ప్రోపర్టి కొనాలంటే ఆమెను సంప్రదిస్తే వెంటనే ఒక వీడియో టేప్ కొన్ని కరపత్రాలను పంపుతోందట మాధురి. ఇక ఆమెకు సినిమాలు తగ్గినా బాధలేదు.

మని... ఆ ఆలస్యానికి కూడా ఓర్చుకోలేని సుశీల... తమ కొత్త కారు తీసుకని లక్ష్మి ఇంటికి వచ్చింది.

పైసా తేడా లేకుండా...మొత్తం వడ్డీతో సహా నలభై మూడు వేలు, అక్కా, బావలకి అందించింది ఆలస్యానికి క్షమించమని కోరుతూ.

“దాందేముందిలేవే! కోడలికి రవ్వల దుద్దులు చేయించాలి. అందుకే అలా రాశాను. నువు బాధ పడకు. అవునూ మీ చిన్నమ్మాయి పద్మ పెద్దమనిషి అయిందని రాశావు కదూ.. ఏదో ఈ మధ్య ఈ రచనా వ్యాసంగంలో పడి రాలేకపోయాను.

“ఇదిగో ఈ వంద రూపాయలు పెట్టి ఏదన్నా కొని పెట్టు” తామిచ్చిన నలభై మూడు వేలలోంచి ఓ వంద నోటు తీసి వద్దన్నా వినకుండా లక్ష్మి కూతురి చేతుల్లో పెట్టింది సుశీల.

డబ్బు చేతుల్లో పెట్టగానే మౌనంగా కార్లో కూర్చున్నాడు కృష్ణ.

“బావగారూ! భోజనం చేసి వెడుదురుగానీ.. రండి...” పిల్చింది లక్ష్మి.

“వద్దమ్మా! మళ్ళీ సిటీలో చాలా పనుంది” కృష్ణ లక్ష్మి ముఖం చూడకుండానే సమాధానం చెప్పాడు.

“అవునూ! లక్ష్మీ నువు మా కారు చూడలేదు గా... రా... అలా... ఆ సందులోంచి తీసుకొచ్చి ఇక్కడ దింపుతాను. నేను డ్రయివింగ్ నేర్చుకున్నాను తెలుసా! మీరు లెండి. నేను డ్రైవింగ్ చేస్తాను. భర్తని పక్కకి తోసి తను కూర్చుంది. వెనక డోర్ తీసి కూర్చుంది లక్ష్మి.

“మీరు కూడా రండర్రా!” పిల్లల్ని పిలచింది.

మేము రాములే పిన్నీ! అమ్మని తీసుకెళ్ళు... పెద్ద పిల్ల దుర్గ అంది.

కారు స్టార్టు చేసింది గర్వంగా.

పక్క సందు మొదట్లోనే దిగి... జాగ్రత్తగా వెళ్ళి రండి! రోడ్డు చాలా రష్‌గా ఉంది. ఇంక ఉంటాను బావగారూ...

“మంచిదమ్మా! ”ఆమె ముఖం చూడలేక ప్రక్కకి తిప్పుకున్నాడు కృష్ణ.

అతనికి తెలుసు. ఆమె గుండె ఎంత మండిపోతోందో.

తమ ఒత్తిడివల్లే ఆమె ఆ ఇంటిని అంత చౌకగా అమ్మిందనీ... ఆ దెబ్బకి ఆమెరాతి గుండె తట్టుకోగలిగినా మానసికంగా దౌర్బల్యుడైన ఆమె భర్త... అదే బాధను తట్టుకోలేడనీ... దాని పర్యవసానం... తీవ్రంగా ఉంటుందనీ...

కానీ...

తమ స్టేటస్...

ఈ సెంటిమెంట్స్ అన్నీ ఆలోచిస్తేతామెందుకూ పనికిరారు.

అయినా తనేం వత్తిడి చేయలేదు.

ఒకే తల్లి పిల్లలు... అక్కాచెల్లెళ్ళు... వాళ్ళే అంతా చేసుకున్నారు... అయినా తన పిచ్చిగానీ.. ధనం ముందు... బంధుత్వాలేపాటి...

అందుకే అన్నారు పెద్దలు.

ధనమూలమిదమ్ జగత్ అని.

భార్య వంక చూశాడు కృష్ణ. ఆమె హుషారుగా కారు నడుపుతోంది. తన రవ్వల దుద్దులకోసం తోడబుట్టిన దాని జీవితం బుగ్గిపాలు కాబోతోందని తెలిసినా.

❀


## అపూర్వ శక్తిగల ఉంగరం


మీరు ఇప్పుడు నిరాశ చెందకండి. శుభ ముహూర్తంలో గ్రహాను సారం తయారు చేయబడిన ఈ తాంత్రిక ఉంగరం ధరించడం వలన కోరుకున్న స్త్రీ లేదా పురుషుని వశం చేసుకునే వీలుంది. కఠిన హృదయులు కూడా మీ వశంలోకి వచ్చి, మీ అడుగుజాడలలో నడుచుకుంటూ మీ ఆజ్ఞను శిరసావహిస్తారు. ఇష్టపడిన వారితో వివాహం జరుగుతుంది. ఉద్యోగం దొరుకుతుంది. ప్రేతాత్మలతో మాట్లాడవచ్చు. కోర్టులో గెలిచే అవకాశం ఉంది. పరీక్షలలో ఉత్తీర్ణులవ్వ వచ్చును. వ్యాపారంలో లాభం వస్తుంది. దుష్టగ్రహాలు శాంతిస్తాయి. జీవితం సుఖశాంతులతో నడుస్తుంది.

ఈ తాంత్రిక ఉంగరం యొక్క వెల రూ. 51/- 24 గంటలలో వెంటనే ప్రభావం చూపిస్తుంది. మీ పేరు ప్రకారం అష్టధాతువులతో తయారుచేయబడుతుంది. చాందీవారి ప్రత్యేక సికిందర్ ఉంగరం వెల 151/- తపాలా ఖర్చులు అదనంగా చెల్లించవలసి ఉంటుంది. ఈ ఉంగరాల ప్రభావం ఎప్పుడూ తప్పుగా పనిచేయదు. వీటి ప్రభావం సరిగా కనుక లేకుంటే మీరు చెల్లించిన మూల్యానికి రెట్టింపు వాపసు చేయబడుతుంది. ఇది వాస్తవం కాదని నిరూపించగలిగినట్లయితే అట్టివారికి రూ. 1000/- నగదు రూపములో ఇవ్వబడుతుంది. ఒకసారి వాడి చూడండి. మీకే తెలుస్తుంది.

వి.పి.పి. ద్వారా తెప్పించుకునే చిరునామా:

**PARAS ASHRAM (M-93)**
**P.O. MAIRA BARITH (GAYA)**


## ‘గుండు’ చేయించుకొన్న రాజేష్‌ఖన్నా



ఈ మధ్య రాజేష్‌ఖన్నాకు భక్తి ఎక్కువయ్యింది. తిరుపతి వెళ్ళి తిరుమలేశునికి తన తల మీదున్న కొద్దిపాటి జుట్టును అర్పించివచ్చాడు. గుండుకి, బట్టతలకి పెద్ద తేడా లేదనుకోండి. తన ‘ఆరాధన’ రోజుల్లో ఇలా గుండు గీయించుకొని ఎప్పుడూ కనిపించలేదు. ఆయన మాట్లాడుతూ “మీరా నాయర్ చిత్రం బుద్ధా లోని టైటిల్ పాత్రను నేను ఇప్పుడు సరిగ్గా సరిపోతాను” అన్నాడు.